

2లో

## సి యం చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన అధికారులు, నాయకులు

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
సెప్టెంబర్ : 21 శనివారం సంపుటి : 28 సంచిక : 226

# కూటమిలో బాలినేని ప్రకంపనలు



### - సర్దుకు పోండన్న జనసేనాని

(అగ్ని ప్రతినిధి,విజయవాడ) వైసీపీకి రాజీనామా చేసి, జనసేనలో చేరనున్న ఒంగోలు మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి ఎపిసోడ్ ఎన్డీఏ కూటమిలో ప్రకంపన సృష్టిస్తుంది. జనసేన లోకి బాలినేని వస్తే కూటమిలో ప్రధాన భాగస్వామి అయిన టిడిపికి సంకట పరిస్థితి ఎదురవనుంది. ముఖ్యంగా ప్రస్తుతం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కి ఇది చాలా ఇబ్బందికరమైన పరిస్థితి. దీంతో దామచర్ల జనార్ధన్ నేరుగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ను కలిసినట్లు రాజకీయ వర్గాల ఉవాచ. బాలినేని కూటమి లోకి వస్తే సర్దుకు పోవడం చాలా ఇబ్బంది కరమని దామచర్ల జనార్ధన్,పవన్ కళ్యాణ్ ను కలిసి చెప్పినప్పటికీ పవన్ కళ్యాణ్ మాత్రం సర్దుకు పోవాల్సిందే అంటూ వెనక్కు పంపించినట్లు సమాచారం. జనసేన వ్యవహారం, టిడిపి కి కాస్త తలనొప్పిగా మారుతుంది. ఇప్పటికే పలు జిల్లాల్లో బిజెపి, టిడిపి మధ్య సఖ్యత తగ్గిపోవడం, జనసేన, టిడిపి మధ్య పొరపొచ్చాలు రావడం స్పష్టంగా కనిపిస్తుంది. ఈనేపథ్యంలో ప్రకాశంజిల్లా రాజకీయాల్లో బాలినేని ఎపిసోడ్ సంచలనంగా మారుతుంది. ఆయన రాకను టిడిపి ఏ మాత్రం జీర్ణించుకోలేక పోతుంది. మరోపక్క జనసేన కు 2లో

# జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు గా బూచేపల్లి



(అగ్ని ప్రతినిధి, ఒంగోలు) దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి ని ప్రకాశం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం వైఎస్ఆర్సీపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీచేశారని పార్టీ వర్గాలు తెలిపాయి. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి పార్టీని వీడి పోవడంతో ఢీలాపడ్డ కార్యకర్తలకు బూచేపల్లి అధ్యక్షుడు కావడం కాస్తా ఊరట కలిగించే విషయం అని ప్రకాశం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. అలాగే జిల్లా కు చెందిన ఇరువురు ఎమ్మెల్యే లు,మాజీ ఎమ్మెల్యే లు శుక్రవారం తాడేపల్లి లో వైయస్ జగన్ ని కలిశారు. బాలినేని వెళ్ళాక, జిల్లాలో నెలకొన్న పరిస్థితులపై చర్చించారు. ఇంకా ఎవరెవరు పార్టీని వీడుతారు అనే దానిపై కూడా చర్చ జరిగింది అని విశ్వసనీయ సమాచారం.

# బీజెవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



అగ్ని న్యూస్,ఒంగోలు(సెప్టెంబర్ 20) : భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవం సందర్భంగా ఒంగోలు లోని ఇందిరా ప్రియదర్శిని లా కాలేజీలో శుక్రవారం రక్త దాన శిభిరం నిర్వహించారు. బిజెపి యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పువ్వాడ దామోదర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్మి నరసింహ రావు (డాక్టర్ సెల్ ) ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం లో క్విస్ కాలేజ్ విద్యార్దులు, లా కాలేజి విద్యార్థులు,యువ మోర్చా నాయకులు 2లో

# జగన్ తో సమావేశమైన జిల్లా నాయకులు



(అగ్ని ప్రతినిధి,అమరావతి)తాడేపల్లి క్యాంపు కార్యాలయములో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డితో శుక్రవారం ప్రకాశం జిల్లానాయకులు పాల్గొన్నారు. వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గా నియమితులైన దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్, ప్రకాశం జిల్లా జెడ్పి ఛైర్మెన్ బుచేపల్లి వెంకాయమ్మ, మాజీమంత్రి సురేష్, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి,మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. పార్టీ సీనియర్ నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి, పార్టీని వీడి వెళ్ళాక జరిగిన ఈ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. బాలినేని వెంట వెళ్ళే వారు ఎవరు, పార్టీ ని నమ్ముకుని ఉండే వారు ఎవరనే దానిపై కూడా చర్చ జరిగింది అని సమాచారం.

## సి యం చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన అధికారులు, నాయకులు

**మొదటి పేజి తరువాయి**

(అగ్ని ప్రతినిధి, ఒంగోలు ) ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం లో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం జిల్లా లోని సంతనూతలపాడు నియోజకవర్గం నాగులుప్పలపాడు మండలంలోని చదలవాడ గ్రామానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు కలెక్టర్ తమీమ్ అన్సారియ, ఇతర అధికారులు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ,పలువురుఎమ్మెల్యేలు హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడ జరిగిన కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొన్నారు.

## కూటమిలో బాలినేని ప్రకంపనలు

**మొదటి పేజి తరువాయి**

భవిష్యత్తు జిల్లా అధ్యక్షులుగా బాలినేని ఉంటారని,ఆ తర్వాత వచ్చే ఎన్నికల్లో రెండు సీట్లు ఆయనకు అప్పచెప్తారని రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్న టాక్. ఇది టిడిపికి ఇంకాస్త ఇబ్బందికరంగా మారుతుంది. ఇప్పటివరకు వైసీపీలో అలజడి రేపిన బాలినేని, భవిష్యత్తులో కూటమిలో కుంపట్లకు కారణం అవుతారా? అంటూ రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. మరి ప్రకాశం జిల్లాలోనే కాక, రాష్ట్రంలో కూడా జనసేన ఇలాంటి నాయకుల తోటి ఎలాంటి ప్రభావాన్ని ఎదుర్కోబోతుందో ముందు ముందు గానీ తెలియదు.

## బీజెవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**మొదటి పేజి తరువాయి**

రక్తదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ ఎస్పీ శ్రీధర్ రావు, బిజెపి జిల్లా అధ్యక్షులు శివారెడ్డి,బిజెపి యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పువ్వాడ దామోదర్, డాక్టర్ సెల్ కార్యవర్గ సభ్యులు కొమ్మి నరసింహ రావు ,జిల్లా ఇన్చార్జి రవి శంకర్, బాపట్ల జిల్లా ఇన్చార్జి కృష్ణా రెడ్డి, జిల్లా నాయకులు యోగయ్య ,సురేష్ , నాయక్, రాము , శ్రీనివాసరావు, రామకృష్ణ, బత్తిన మహేష్ పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం



## వికలాంగులకు అన్నదానం చేసిన డాక్టర్ చప్పల్లి కనకదుర్గ

అగ్ని న్యూస్ మార్కాపురం(సెప్టెంబర్ 20) : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ చైర్మన్, శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్,మార్కాపురం మున్సిపల్ కౌన్సిలర్,శ్రావణి హాస్పిటల్ అధినేత్రి డాక్టర్ చప్పల్లి కనకదుర్గ కుమారుడు డాక్టర్ రిషిక్ శేఖర్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని పట్టణంలోని జవహార్ నగర్ కాలనీలో గల స్ఫూర్తివెల్ఫేర్ సొసైటీ నందు మానసిక వికలాంగుల విద్యార్థులకు అన్న వితరణ చేశారు. పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబాసత్సంగ సమితి వారు ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహించే అన్న వితరణ లో భాగంగా రిషీక్ శేఖర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా సాయిబాబా సత్సంగము నందు డొనేట్ చేసిన విరాళం తో శుక్రవారం స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ నందుఅన్న వితరణ కార్యక్రమం నిర్వహించామని డాక్టర్ కనకదుర్గ తెలిపారు. ఈ సందర్భంగా స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ ప్రిన్సిపాల్ భాను మరియు సిబ్బంది విద్యార్థులు డాక్టర్ రిషిక్ శేఖర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డాక్టర్ కనకదుర్గ ను సొసైటీ సిబ్బంది శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ శిరిడి సాయిబాబా సత్సంగ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మంచి ఆరోగ్యం కోసం పౌష్టికాహారం తీసుకోవాలి



**- సీడీపీఓ సుశీలాదేవి**

అగ్ని న్యూస్, మార్కాపురం (సెప్టెంబర్ 20): పట్టణంలోని ఇండో ఫ్యాక్టరీ ఏరియా కోడ్ నం.57, 58 అంగన్వాడీ కేంద్రాలలో పోషక మహోత్సవాలు కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి సీడీపీఓ సుశీలాదేవి హజరు అయ్యారు.సెప్టెంబరు 1 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు ప్రతి అంగన్వాడి సెంటర్ నందు ఈ కార్యక్రమాలు జరుగుతాయని సీడీపీఓ తెలిపారు. ప్రతి ఇంటిలో ఆడ వారే ఆహారం విషయంలో ప్రాముఖ్యత చూపిస్తారు కనుక మహిళలు మిగత ఇంటిలోని వారు కూడా మంచి పౌష్టికాహారాన్ని తీసుకునే విధంగా బాధ్యత తీసుకోవాలి అని అన్నారు. ముఖ్యంగా చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు ఆహారంగా తీసుకుంటే మంచిది అని అన్నారు. ఆకుకూరల రారాజు మునగాకు అని, మునగాకు ను ఎక్కువగా వినియోగించాలని కోరారు. అవిసె గింజలు పౌడర్ లాగా తయారు చేసుకొని, రోజు ఒక స్పూన్ ఆహరంలో తీసుకుంటే కిశోరి బాలికల్లో ,మహిళల్లో రక్త హీనత తగ్గించవచ్చు అని తెలియచేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ రవికుమారి,అంగన్ వాడి కార్యకర్తలు తోట రేణుకాదేవి, ఏనుగుల రమణమ్మ,ఆయాలు, సావిత్రి అల్లూరమ్మ, తల్లులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## టిడిపి నాయకుల దాడిలో గాయపడిన వారికి ఆర్థిక సహాయం



అగ్ని న్యూస్,పుల్లలచెరువు (సెప్టెంబర్ 19): మండలంలోని అక్కపాలెం తండాలో టీడీపీ కార్యకర్తల దాడిలో తీవ్రంగా గాయపడి యర్రగొండపాలెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైసీపీ సానుభూతి పరురాలు వడితే వర్షాబాయి కుటుంబానికి 5 వేల రూపాయలను తన క్యాంప్ కార్యాలయంలో తన అనుచరుల ద్వారా యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, చాపలమడుగు సర్పంచ్ తమ్మినేని సత్తి రెడ్డి, నాయుడు పాలెం సర్పంచ్ కోటిరెడ్డి, మల్లపాలెం సర్పంచ్ రమణారెడ్డి, మర్రివేముల వైసీపీ నాయకులు రోశి రెడ్డి, కార్యకర్తలు పోసాని నాగరాజు, ఎల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి చెన్నారెడ్డి,బందెల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## 16 వ వార్డులో ఇది మంచి ప్రభుత్వం



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 20): సియం నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక 16 వ వార్డులో శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. 16 వార్డు ఇంచార్జి చల్లగాలి విద్యాసాగర్ ఆధ్వర్యంలో జరిగినటువంటి ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో 10 వ సచివాలయం సిబ్బంది,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దూపాడు లో ఇది మంచి ప్రభుత్వం





అగ్ని న్యూస్,త్రిపురాంతకం (సెప్టెంబర్ 20):మండలంలోని దూపాడు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ ఎనిబెర అనూష మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల పాలనలో ప్రజలు 100 శాతం సంతృప్తిగా ఉన్నారని, ఇది మంచి ప్రభుత్వం అని ప్రశంసించారు. అనంతరం గ్రామ సచివాలయం ఆవరణంలో మొక్కలు నాటి గడప గడపకు వెళ్లి 100 రోజులలో జరిగిన అభివృద్ధి పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి సచివాలయం పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వంద రోజుల పాలనపై ప్రజలకు అవగాహన



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 20): మండలంలోని నాయుడుపల్లి, మన్నెంవారిపల్లి గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల పాలనపై ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం ఈ వంద రోజుల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనుపై వివరించారు.ప్రభుత్వం విడుదల చేసిన కరపత్రాలను అంటించారు. ప్రభుత్వం వచ్చిన మూడు నెలల్లో పలు సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించినట్లు ప్రజలకు తెలియజేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా చెప్పిన మొత్తం పెంచి అర్హులైన వారికి పింఛన్ అందజేస్తున్నట్లు నేతలు తెలిపారు. త్వరలోనే మిగిలిన సంక్షేమ పథకాలకు కూడా శ్రీకారం చుట్టనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పీఎస్ ఖాసిం, డీలర్ కందుల శ్రీనివాస రెడ్డి, తెదేపా నాయకులు వల్లపునేని చిన్న గాలెయ్య, వెంకట రాజు, గర్ని ప్రసాద్, షేక్ బాజీ, మన్నెం శ్రీరాములు, వెంకటేశ్వర్లు, చిన్న వెంకట రామయ్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth

21 శనివారం , సెప్టెంబర్ 2024

## వరద బాధితులకు రూ.25 వేల ఆర్థిక సహాయం



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్ 20): వరదల కారణంగా సర్వం కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విజయవాడ ప్రజలకు యర్రగొండపాలెం ప్రైవేట్ టీచర్స్,లెక్చరర్ల యూనియన్ వారు 25వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. శుక్రవారం సాయంత్రం ఎర్రగొండపాలెం ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్ల యూనియన్ వారు ఎర్రగొండపాలెం తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబును మర్యాద పూర్వకంగా కలిసి విజయవాడ వరద బాధితులకు సహాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి 25 వేల రూపాయలు అందించారు. ఈ సందర్భంగా పి.టి. యల్.యు.యూనియన్ నాయకులు ఉదారంగా స్పందించి వరద బాధితులకు సహాయం అందించడం అభినందనీయమని ఎరిక్షన్ బాబు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్ల యూనియన్ అధ్యక్షులు గుమ్మా రాజయ్య, ఎర్రగొండపాలెం మండల అధ్యక్షులు నానా నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు మండ్ల సురేష్ బాబు, కార్యదర్శి అబ్దుల్లా, నాయకులు, సలీం, మురళి, ప్రవీణ్,శ్యాం రాజు పాల్గొన్నారు.

## 20 వ బ్లాక్ లో ఇది మంచి ప్రభుత్వం



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 20): కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో 20 వ బ్లాకు లో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు, టిడిపి పట్టణ అధ్యక్షులు మౌలాలి, జనసేన నాయకులు ఎన్వి సురేష్, బిజెపి 20 వ వార్డు అధ్యక్షులు డి రవి, బిజెపి అసెంబ్లీ మీడియా కన్వీనర్ మర్రిపూడి రామకృష్ణ, టీడిపి వార్డ్ కన్వీనర్ ఓర్సు శ్రీకాంత్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంద రోజుల కూటమి పాలనలో చేపట్టిన కార్యక్రమాలు వివరించారు.

## ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:

## విద్యార్థి దశలో చేసే కృషి ఉజ్వల భవిష్యత్తుకు పునాది



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్ 20): విద్యార్థి దశలో కష్టపడి విద్య పట్ల కృషి చేసిన ప్రతి ఒక్క విద్యార్థి తమ జీవితంలో ఉజ్వల భవిష్యత్ కు పునాది వేసుకోగలరని అటువంటి పునాదులు వేసుకునే కేంద్రాలే విద్యాలయాలని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మార్కాపురం రామ్ భూపాల్ రెడ్డి తెలిపారు. గత సంవత్సరం మార్చి నెలలో నిర్వహించిన పబ్లిక్ పరీక్షలలో పదవ తరగతి, ఇంటర్ మొదటి, రెండో సంవత్సరాలలో మొదటి రెండు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మార్కాపురం రామ్ భూపాల్ రెడ్డి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శుక్రవారం ఎర్రగొండపాలెం కస్తూర్బా గాంధీ విద్యాలయాలయం నందు జరిగిన కార్యక్రమంలో ఆర్థిక కారణాలతో విద్యార్థులు మధ్యలో చదువు మానుకోకూడదనే సంకల్పంతో పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తోడ్పాటునందిస్తున్న మార్కాపురం రాంభూపాల్ రెడ్డి ఎంతో అభినందనీయులని కార్యక్రమానికి హాజరైన మండల విద్యాశాఖాధికారులు పి. ఆంజనేయులు, యస్. మల్లు నాయక్ ప్రిన్సిపల్ తిరుమల దేవి ఉపాధ్యాయ సిబ్బంది తెలియజేశారు. కస్తూర్బా గాంధీ కళాశాల ప్రిన్సిపల్ తిరుమల దేవి మాట్లాడుతూ విద్యారంగంలో పేద విద్యార్థులకు చేస్తున్న సేవలను ప్రధానమంత్రి గుర్తించిన రాంభూపాల్ రెడ్డి మన ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం మనకెంతో గర్వకారణం అని అన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలతో పాటు, ప్రశంసా పత్రాలు రాంభూపాల్ రెడ్డి, మండల విద్యాధికారులు, ప్రిన్సిపల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం కెజిబివి సిబ్బంది, మండల విద్యాధికారులు రాంభూపాల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.

## రైల్వే భద్రతా ఉత్సవాల సందర్భంగా సిబ్బందికి బీజేపీ నాయకులు ఘన సన్మానం



అగ్ని న్యూస్,గిద్దలూరు (సెప్టెంబర్ 20): రైల్వే ప్రయాణికులకు ధైర్యం, భద్రతను కల్పించడం అభినందనీయమని పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా గిద్దలూరు రైల్వే స్టేషన్ లో స్టేషన్ ఎస్సై కె పిచ్చిరెడ్డి ని ఘనంగా సన్మానించారు. ప్రతి రోజూ కొన్ని లక్షల మంది ప్రయాణికులు రైల్వేల ద్వారా తమ గమ్య స్థానాలకు వెళుతున్నారు. వారికి ఎటువంటి అభద్రత లేకుండా వారికి ధైర్యం కల్పించడంలో భద్రతా సిబ్బంది ముఖ్య పాత్ర పోషించడం ఎంతో గర్వ కారణమని, కావున వారిని సన్మానించడం ఎంతో గర్వంగా ఉందని పట్టణ అధ్యక్షులు తెలియచేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలి, షఫీ, జిల్లా ఓబిసి మోర్చ కార్యవర్గ సభ్యులు వీర చక్రం, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్,బీజేపీ యువ నాయకులు కృష్ణ ,టీడీపీ నాయకులు లకుమారపు శ్రీను, రైల్వే సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ అల్తాఫ్ హుస్సేన్, కానిస్టేబుల్స్ శేషయ్య, సాంబశివ రావు, రసూల్ పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం... మంచి ప్రభుత్వం



అగ్ని న్యూస్,తర్లుపాడు (సెప్టెంబర్ 20): మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో గల రజక బజార్ లో ఎంపీడీఓ ఎస్ నరసింహులు, తర్లుపాడు మండల స్పెషల్ ఆఫీసర్ వెలుగొండ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి పురాతన రెడ్డి లు శుక్రవారం ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం నిర్వహించారు. 100 రోజులు పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అండగా మెగా డిఎస్సి భర్తీ కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, పెన్షన్ ఒకేసారి వేయి రూపాయలు పెంచి మొదటి నెలలో 7 వేల రూపాయలు పెన్షన్ అందజేశారని, ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు పడుతున్నాయని, పేదలకోసం 5రూపాయలకే అన్నా క్యాంటిన్ లు ఏర్పాటు చేసారని, ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేసారని, విజయవాడ వరద ముప్పుతో అల్లాడుతున్న ముప్పు బాధితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిద్రహారాలు మాని వారిని రక్షించారాని ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఈ ఎఈ నిర్మల్ బాబు, పిఓఆర్డీ బాలకృష్ణ, పంచాయితీ కార్యదర్శి అచ్యుతరావు, వెల్ఫేర్ శ్రీధర్ రెడ్డి, ఎఎన్ ఏం రాధా, మహిళ పోలీస్ మౌనిక, డిజిటల్ అసిస్టెంట్ రమణ రెడ్డి, సర్వేయర్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# 23 వ బ్లాక్ లో ఇది మంచి ప్రభుత్వం



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 20): ప్రభుత్వ ఆదేశాల మేరకు 23 బ్లాక్ లో శుక్రవారం కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అమలు చేసిన కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో 23 బ్లాక్ ఇన్చార్జి పఠాన్ ఖాన్,టిడిపి నాయకులు నారాయణ, రమేష్, గుమ్మా శీను, ప్రసాద్ లు పాల్గొన్నారు.




## కూటమి ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వం లో పాల్గొన్న ఎమ్మెల్సీ




అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల (సెప్టెంబర్ 20): పెద్దదోర్నాల పంచాయతీ ఆవరణలో దోర్నాల స్పెషల్ ఆఫీసర్ జగన్నాథరావు ఆధ్వర్యంలో శుక్రవారం కూటమి ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎర్రగొండపాలెం టిడిపి ఇంచార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు, ప్రత్యేక అతిథిగా ఎమ్మెల్సీ అశోక్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ పాలనలో వంద రోజులు పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అండగా మెగా డీఎస్సీ బర్తికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, పెన్షన్ ఒకే సారి వేయి రూపాయలు పెంచి మొదటి నెలలో 7వేల రూపాయలు పెన్షన్ అందజేశారని ఉద్యోగులకు ఒకటో తారీకునే జీతాలు పడుతున్నాయని విజయవాడ వరద ముప్పుతో అల్లాడుతున్న ముంపు బాధితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిద్రాహారాలు మాని వారిని రక్షించాలని ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేశారు.ఎమ్మెల్సీ అశోక్ బాబు మాట్లాడుతూ వంద రోజులు పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వం పేదల కోసం ఐదు రూపాయలకే అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి ప్రజలకు కడుపునింపాడని కొనియాడారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దు చేశారని గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్య విద్య అందుబాటులో ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మ పద్మజ, సర్పంచ్ చిత్తూరు హారిక, తహసిల్దార్ కే శాంతి, ఎంపీడీవో నాసర్ రెడ్డి, బిజెపి వైపాలెం ఇంచార్జి ఏనుముల నాగేశ్వరరావు, టిడిపి కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, ఎస్కే మాబు, జనసేన కన్వీనర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం పై అవగాహన కార్యక్రమం



అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల (సెప్టెంబర్ 20): మండల కేంద్రమైన దోర్నాల ఎంపీడీఓ కార్యాలయం నందు సమాచార హక్కు చట్టం -2005 పైన వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులకు, గ్రామ స్థాయి అధికారులకు, రైతులకు శుక్రవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ చట్టం ఉద్దేశ్యం అధికార యంత్రాంగంలో పారదర్శకత, జవాబుదారితనం తీసుకు రావడం, అవినీతిని అరికట్టడం, ప్రభుత్వం కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించడం, పరిమిత ద్రవ్యవనరులను సమర్ధవంతంగా వినియోగించటం గురించి తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ ఎం.నాసర్ రెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం లో దరఖాస్తు రుసుము ఎలా చెల్లించాలి, చట్ట పరిధిలో సెక్షన్ ల గురించి వివరించడం జరిగింది.తహసీల్దార్ కె . శాంతి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ కార్యాలయం లో సెక్షన్ 5(1)మేరకు పి ఐ ఓ, ఏ పి ఐఓ ఉంటారనీ సమాచారం కొరకు సమాచారం తెలిపే బోర్డు ఏర్పాటు చేయాలనీ తెలిపారు.ఈ చట్టాన్ని రాజ్యాంగం కల్పించిన ఈ హక్కును ఉపయోగించుకొని ఎలాంటి సమాచారాన్ని అయినా పొందవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు అయిన ఎంఈఓ మస్తాన్ నాయక్ , పంచాయతీ రాజ్ ఏఇ రవీందర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ ఎంపీడీఓ ఆఫీస్ పరిపాలన అధికారి జ్ఞాన ప్రసూనాంబ , గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యన సహకులు, రైతులు పాల్గొన్నారు.



# సమాచార హక్కు చట్టం పై అవగాహన కార్యక్రమం



అగ్ని న్యూస్, కొమరోలు(సెప్టెంబర్ 20):స్థానిక మండల వ్యవసాయాధికారి కార్యాలయం లో సమాచార హక్కు చట్టం -2005 పై మండల స్థాయి లో ఉద్యోగులకు, రైతులకు, ప్రజలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి. బాలాజీ నాయక్ మాట్లాడుతూ సెక్షన్ -3 ప్రకారం సమాచారం పొందడం మీకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, దరఖాస్తు చేయడం చాలా సులభం అని వివరించారు ఈ చట్టం ద్వారా ప్రభుత్వ యంత్రాంగం నుండి సమాచారం పొందేందుకు ఉపయోగపడే సెక్షన్ల గురించి తెలియజేశారు.మండల వ్యవసాయాధికారి కె.రాజశ్రీ మాట్లాడుతూ ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమనగా అధికార యంత్రంగం లో పారదర్శకత తీసుకురావటం, అవినీతిని అరికట్టడం, ప్రభుత్వం,వాటి విభాగాలు ప్రజలకు జవాబుదారీగా ఉండడం, సమాచారం లో పారదర్శకత ఉండాలని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించడం పరిమిత ద్రవ్యవనరులను సమర్ధవంతంగా వినియోగించటం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో వెలుగు ఎపియం కె. పాండురంగ ప్రసాద్, గ్రామ వ్యవసాయ, ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.






# తిరుమల లడ్డు వివాదంపై కేంద్రం హోంశాఖకు ఫిర్యాదు

(అగ్ని ప్రతినిధి,అమరావతి)

తిరుమల లడ్డు వివాదం ప్రస్తుతం దేశంలో కాకుండా.. ప్రపంచ దేశాలలో కూడా చాలా వివాదాస్పదంగా మారింది. దీనిపై ఇప్పటికే చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు రచ్చగా మారాయి.అదే విధంగా గత సర్కారు పవిత్రమైన తిరుమలను ప ూర్తిగా అపవిత్రం చేసే విధంగా పనులు చేసిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. భక్తులు తిరుమల లడ్డు అంటే ఎంతో పవిత్రంగా భావిస్తారు.

తిరుమల లడ్డు కు కొన్ని ఏళ్ల చరిత్ర కూడా ఉంది. అలాంటిది తిరుమల లడ్డు లో.. పంది కొవ్వు, చేప నూనె.. వంటి ఇతర పదార్థాలను ఉపయోగించినట్లు కూడా సంచలన విషయం దేశమంతా దుమారమైంది. ఏకంగా ముఖ్యమంత్రి తిరుమలలోని లడ్డు గురించి వ్యాఖ్యలు చేయడమే కాకుండ..ల్యాబ్ రిపోర్ట్ ను సైతం బహిరంగ పరిచారు.దీంతో ఇప్పుడిదీ చాలా వివాదాస్పదంగా మారింది. శ్రీవారికి మనదేశంలోనే కాకుండా.. ప్రపంచ వ్యాప్తంగా కొన్ని కోట్లాది మంది భక్తులు ఉన్నారు.ఈ క్రమంలో తాజాగా తిరుమల లడ్డు లో ఉపయోగించే పదార్థాలలో.. పంది కొవ్వు, చేప నూనె ఉపయోగించారని వార్తలు తెలిసి..చాలా మంది భక్తులు తీవ్ర మనోవేదనకు లోనవుతున్నట్లు తెలుస్తోంది. దీనిపై వెంటనే విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్ లు సైతం వెల్లువెత్తుతున్నాయి.ఇదిలా ఉండగా.. దీనిపై వైఎస్సార్సీపీ కూడా గట్టిగానే కౌంటర్ ఇస్తుంది. చంద్రబాబు.. లడ్డు వ్యాఖ్యలపై వైసీపీ.. హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ ను దాఖలు చేశారు. దీనిపై ధర్మాసనం.. వచ్చే బుధవారం పిటిషన్ ను విచారిస్తామని చెప్పింది. మరోవైపు లడ్డు వివాదంపై ప్రముఖ న్యాయవాది వినీత్ జిందాల్ మండిపడ్డారు.

హిందువుల నమ్మకాలను, విశ్వాసాలను, ఆలయం పవిత్రతను భంగం కలిగేలా జగన్ ప్రవర్తించారన్నారు. రాజకీయ నేతలు, హిందు సంఘాలు, పలువురు మేధావులు, శ్రీవారి భక్తులందరూ నాటి జగన్ ప్రభుత్వ వైఖరి పట్ల తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ఈ క్రమంలో.. న్యాయవాది జిందాల్..కేంద్ర హోంశాఖకు ఫిర్యాదు వెళ్లింది.




ప్రముఖ న్యాయవాది వినీత్ జిందాల్ ఫిర్యాదు చేశారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా.. గత జగన్ మోహన్ రెడ్డి నీచానికి పాల్పడ్డారని ఆరోపించారు.జగన్ మోహన్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు కేంద్ర హోం శాఖకు వినీత్ జిందాల్ ఫిర్యాదు చేశారు.వెంటనే దీనిపై టీటీడీ కూడా స్పందించాలని, జంతువుల కొవ్వు నెయ్యిని సరఫరా చేసిన కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగన్ తో పాటు ఇందుకు కారకులైన వారిపై భారత న్యాయ సంహిత లోని పలు సెక్షన్ల కింద వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. అదే విధంగా.. జాతీయ భద్రతా చట్టం కింద కూడా జగన్ మోహన్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలి న్యాయవాది వినీత్ జిందాల్ ఫిర్యాదులో పేర్కొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)